# ప్రతిఫలం

"ద్వారక"

చాలాకాలం క్రిందట గ్రీసు దేశాన్ని జాన్ అనే చక్రవర్తి పరిపాలించాడు. అతని పరిపాలనలో దేశం చాలా సుఖపడ్డది. గ్రీకు ఖజానా పొర్లిపోయింది.

సర్వసంపదలతో తులతూగిపోతున్న చక్రవర్తికి తాను నివసిస్తున్న పాతభవనం యేమాత్రం బాగుండలేదని తోచింది. తన దర్జాకు తగిన సుందరభవనం వేరే కట్టించాలని అనుకున్నాడు. ఎంత ధనమయినాసరే ఖర్చుచేయటానికి సిద్ధపడ్డాడు. భవనం నిర్మించటానికి అనువైనస్థలంకోసం జాన్ రాజ్యమంతా విసుగూ, విరామం లేకుండా అన్వేషించాడు.

చివరికి ఒక చక్కని ప్రదేశం కనిపించింది. విశాలమైనస్థలం. ముందు వెనుక కంటికి ఇంపయిన సుందరదృశ్యాలు. చక్కని పరిసరాలలో ఇమిడివున్నది. కాని దాని ప్రక్కనే బీదవృద్ధురాలి కుటీరం ఒకటి ఉన్నది.

తన ప్రక్కనవున్న ఉద్యోగులతో "ఈ స్థలం నాకు నచ్చింది. ఆ కుటీరం తీసేస్తే చాలాబాగుంటుంది." అని చెప్పాడు జాన్.

ఉద్యోగులు వృద్ధురాలిదగ్గరకు పోయి ఆ విషయం తెలియజేశారు. ఆవిడ ఏడుస్తూ రాజుగారికాళ్ల మీద బడింది.

"మహారాజా! ఈ కుటీరం ఎప్పుడో మా తాతముత్తాతలు కట్టించారు. కళ్లారా ఈ యిల్లు



కడలి ఒడ్డున ఒడలుమరచిన బుడుతడు

—ఫోటో: గోపాల్, మద్రాసు

చిన్నపిల్లల టీచరు: మధు! నీకెంతవరకు అంకెలువచ్చో చెప్పు.

మధు: 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, జాకీ, క్వీను, కింగు.

—కె. వేణుగోపాల్ రావ్, కోడంబాక్కం.

* * *

"నాన్నా!...నాన్నా!! నేను వారిమీద అలిగి వచ్చేశాను. అమ్మా!!...అమ్మా!!...అమ్మ ఏదీ నాన్నా?"

"అది నామీద అలిగి నిన్ననే పుట్టింటికి వెళ్లిపోయింది"

* * *

మాయంకావటం నేను చూడలేను. నా ప్రాణంతో సమానమయినది ఈ గుడిసె. దయతో మన్నించండి. మీరు మహారాజులు! మీ చిత్తం, మా భాగ్యం" అని.

చక్రవర్తి ప్రక్కనఉన్న ఉద్యోగస్థులందరూ ఆ ముసలిదాన్ని చూచి ఎగతాళిచేశారు. నోటికి వచ్చినట్లల్లా మాట్లాడారు. చక్రవర్తి ఆ గుడిసెను తప్పక పీకిపార వేసి స్థలాన్ని ఆక్రమించుకొంటారని అనుకున్నారు. చక్రవర్తి కొంతసేపు మౌనంగా ఉన్నాడు. తరువాత వారందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగేటట్లు ఆయన ముసలావిడతో ఇలా చెప్పారు.

"అవ్వా! నీ కుటీరంలో నీవు నివసించవచ్చును. అందుకు నీకు హక్కు ఉన్నది. నీ కుటీరం ప్రక్కనే నా భవనం నిర్మించుకుంటాను. నా రాజభవనం ప్రక్కన నీ పూరి గుడిసె ఉన్నంతమాత్రాన నా భవనానికి లోటు కలుగదు. కలిగినా ఫరవాలేదు. అందువల్ల నా భవనం ఆకర్షణ సన్నగిల్లినా అంతమాత్రాన నామీదఉన్న గౌరవానికి లోటు రాదు. కదా!"

చక్రవర్తి తనమాట నిలుపుకున్నాడు. ఆ పూరిగుడిసెప్రక్కనే రాజభవనం వెలిసింది. పేరుప్రఖ్యాతులతో జాన్ ఎంతో కాలం రాజ్యాన్ని పరిపాలించాడు.

కిరీటంగల తలచుట్టూ ఎప్పుడూ ఆపదలు గుమిగూడిఉంటాయి. చక్రవర్తి మంత్రులిద్దరు ప్రభువుపై కుట్ర పన్నారు. ఆ పేదరాలి పూరిగుడిసె ప్రక్కన కూర్చొని, వారు జాన్ రాజును హత్యజేసి అతడిరాజ్యాన్ని ఏవిధంగా అపహరించాలో పథకం తయారుచేశారు. ఇంట్లోనుంచి కాలు బయట పెట్టలేని ఆ మూడు కాళ్ల ముసలమ్మ వారి మాటలన్నింటిని విని, రాజుగారికి తెలియజేసింది. రాజుగారిని హత్యచేయదలిచిన ఆ మంత్రులిద్దరికీ కాలం తీరింది. ఈ విధంగా జాన్ చూపిన ఔదార్యానికి తగు ప్రతిఫలం లభించింది.

"ఇతరుల న్యాయమయిన హక్కులకు భంగం కలిగించకుండా ఉండేవారే నిజమయిన తెలివిగలవారు. ఒకనాడు ఆ వృద్ధురాలికి తన గుడిసెమీదగల హక్కును కాపాడాను. ఈనాడు ఆ వృద్ధురాలు నాకు నా సింహాసనం మీదగల హక్కును కాపాడింది! అని కృతజ్ఞతతో జాన్ ఆమెను ప్రశంసించాడు. ★

హకల్ బెరీఫిన్
వెల: రు. 2-0-0 లు.
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.

ఎప్పుడూ క్షణమైనా చింతలేదు

అతడు లాక్టోజన్ పాప కావడమే కారణం. తల్లిపాలవలె పుష్టికరమైనదేకాక తేలికగా లాక్టోజన్ అరుగుతుంది.




విశ్వసించండి
LACTOGEN
తల్లిపాలు ఇవ్వలేనపుడు

ఉచిత లాక్టోజన్ ఫోల్డర్ కు ఈ కౌపన్ పూర్తిచేసి పంపండి. నెస్లెల్స్ ప్రాడక్ట్స్ (ఇండియా) లి. పోస్టు బాక్సు 396, కలకత్తా

8

పేరు ______
చిరునామా ______
______

LG/G/8